VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL   ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి   గురువారం 30-11-2023   సంపుటి : 06   సంచిక : 82   పేజీలు : 8   వెల : రూ 3-00



# ఏపీ లో ఎన్నికలపై ఊహాగానాలకు తెర లేపిన ఎలక్షన్ కమిషన్.....

## గేరు మార్చిన పొలిటికల్ పార్టీల నేతలు.....
## రంగం లోకి దిగుతున్న ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు.

అమరావతి( విభారె) ):ఎట్టకేలకు తెలుగు రాష్ట్రాలలో ఒకటైన తెలంగాణా లో నేడు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ తెలంగాణా రాష్ట్రం పై ప్రత్యేక ఫోకస్ పెట్టిన పలు రాజకీయ పార్టీలు, రాజకీయ విశ్లేషకులు ఇక నుంచి మరో తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ పై ఉంచ నున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఇందు కోసం ఒక్కో ప్రాంతానికి ఒకొక్క సీనియర్ ఐ. ఏ.ఎస్.విధుల నిమిత్తం నియమించడం జరిగింది. ఇందులో భాగంగా ఉత్తరాంధ్ర జిల్లాల ప్రత్యేక పరిశీలకుడిగా నియమితులైన రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె. శ్యామలరావు ఇప్పటికే డ్యూటీలో దిగేశారు. రెండు రోజులుగా ఆకస్మిక తనిఖీలు షురూ చేశారు. జాబితాలను, సంబంధిత రికార్డులను పరిశీలిస్తున్నారు. ఓట్ల తొలగింపు విషయంలో జాగ్రత్త వహించాలని, ఓటరు అంగీకారం తీసుకున్న తర్వాత మాత్రమే చర్యలు తీసుకోవాలని సూచించారు .తెలంగాణలో ప్రచారపర్వం ముగిసిపోయింది. దీనితో తెలంగాణా లో ఎన్నికల హడావిడి అంతా ఖేల్ ఖతమ్, దుకాణ్ బంద్ లాగా తయారైనది. ఇక పోతే ఏపీ పరిస్థితేంటి..? అటు నుంచి కూడా ఎన్నికల హీట్ మొదలైపోయింది. ఎన్నికల తేదీలు ఫలానా అంటూ ఊహాగానాలు ఊపందు కోవడంతో పొలిటికల్ పార్టీల నేతల్లో గుబులు తో పాటు ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగి పోతున్నాయి. ఏపీలో సడన్‌గా మారిన ఈ వాతావరణానికి అసలు కారణం మరెవరో కాదు.. స్వయాన ఎలక్షన్ కమిషనే!2019లో అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఏప్రిల్ 11న ఒకే దశలో ఎన్నికలు జరిగాయి. మార్చి 18న నోటిఫికేషన్, ఏప్రిల్ 11న పోలింగ్, మే 23న కౌంటింగ్. ఇలా పోలింగ్‌కి, ఫలితానికి దాదాపు 40 రోజులు గ్యాప్ ఉండడంతో అప్పటి ఉత్కంఠ ఏ రేంజ్‌లో నడిచిందో ఇప్పటికీ గుర్తుంది. మరి, ఈసారి ఏపీలో ఎన్నికల ప్రక్రియ ఎలా ఉండబోతోంది..? ఈ క్లారిటీ ఐతే లేదు గానీ, ఎన్నికల తేదీలపై రూమర్లు మాత్రం ఓ రేంజ్‌లో షురూ అయ్యాయి. ఫిబ్రవరిలో నోటిఫికేషన్, మార్చిలో ఎన్నికలు అంటూ ఒక తేదీ, ఏప్రిల్‌లో నోటిఫికేషన్, మేలోగా ఎన్నికలు అంటూ మరిన్ని డేట్స్ ప్రచారంలో ఉన్నాయి.అప్పుడే ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్టోరల్ అబ్జర్వర్లను నియమించింది ఎలక్షన్ కమిషన్. 2024 స్పెషల్ సమ్మరీ రివిజన్ రూపకల్పన తనిఖీ కోసం అయిదుగురు సీనియర్ ఐఏఎస్‌లను అబ్జర్వర్లుగా నియమిస్తూ ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆకస్మిక ఆదేశాల తోనే ఏపీలో ఎన్నికల హడావుడి మొదలైంది. ఉత్తరాంధ్ర జిల్లాలకు ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జే. శ్యామల రావును, ఏలూరు, కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాలకు బి.శ్రీధర్, గోదావరి సెక్టార్‌లో ఎన్.యువరాజ్‌ను, దక్షిణ కోస్తా జిల్లాలకు డాక్టర్ పోలా. భాస్కర్‌ను, రాయల సీమ జిల్లాలకు డి.మురళీధర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఓటర్ల జాబితా పూర్తయ్యేలోగా వీళ్లంతా వారికి కేటాయించిన జిల్లాల్లో జనవరి 4వ తేదీ లోగా మూడుసార్లు పర్యటిస్తారు. తొలి పర్యటనలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం. అవుతారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఫిర్యాదులు, అభ్యంతరాలు తీసుకుంటారు. సాధారణ ప్రజలు కూడా రోల్ అబ్జర్వర్లను కలిసి ఫిర్యాదులు చేసేందుకు అవకాశాన్ని ఎన్నికల సంఘం ప్రజలకు కల్పించింది. ఉత్తరాంధ్ర జిల్లాల ప్రత్యేక పరిశీలకుడిగా నియమితులైన రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె. శ్యామలరావు ఇప్పటికే డ్యూటీలోకి దిగేసినట్లు తెలుస్తోంది. రెండు రోజులుగా ఆకస్మిక తనిఖీలు షురూ చేశారు. జాబితాలను, సంబంధిత రికార్డులను పరిశీలిస్తున్నారు. ఓట్ల తొలగింపు విషయంలో జాగ్రత్త వహించాలని, ఓటరు అంగీకారం తీసుకున్న తర్వాత మాత్రమే చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఇక, ఏపీలో రాజకీయ పార్టీలు కూడా అంతే స్పీడుగా సమాయత్త మవుతున్నాయి. అధికార పార్టీ వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే శంఖారావం ఊదేశారు. సామాజిక సాధికార యాత్ర పేరుతో బస్సులో తిరిగేస్తున్నారు అధికార పార్టీ నేతలు. ఫిబ్రవరిలో మేనిఫెస్టో రిలీజ్ చేస్తామని జగన్ ప్రకటించేశారు. చంద్రబాబు కూడా డిసెంబర్ మొదటి వారం నుంచి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటారు. లోకేష్ యువగళం యాత్ర కూడా రీస్టార్ట్ అయింది. ఈ ఆదివారాని కల్లా తెలంగాణ ఎన్నికల సందడి ముగిసి పోతుంది గనుక బీజేపీ, జనసేన కూడా ఏపీ మీద ప్రత్యేకంగా ఫోకస్ చేసే ఛాన్స్ ఉంది. విపక్షాల పొత్తుపై నెలకొన్న సందేహాలు కూడా తీరిపోనున్నాయి. ఓటర్ల జాబితా తుదిదశకు చేరుకోవడం, ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడం, రాజకీయ పార్టీలు కాంపైనింగ్‌లో జోరు పెంచడం చేస్తున్నాయి. ఏపీలో ఎన్నికల హడావుడి షురూ అయ్యినట్లుగానే అనిపిస్తోంది. ఇక మార్చిలోనే ఏపీలో బిగ్ షో గ్యారంటీ అనే క్లారిటీ కూడా వచ్చేస్తోంది. మరి రానున్న రోజుల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో విజయ లక్ష్యాన్ని చేరాలంటే ప్రస్తుత అధికార వైకాపా నాయకులు, ప్రతిపక్ష తెలుగుదేశం - జన సేన కూటమి నాయకులు అహికారం కోసం ఎన్ని పాట్లు పడాల్సి వస్తోందో వేచి చూడాల్సిందే.

# పారిశ్రామిక రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



## పరిశ్రమలకు అనుమతులు, వసతులపై కలెక్టర్లు దృష్టి సారించాలి
## రాష్ట్రంలో రూ1,072 కోట్ల విలువైన పరిశ్రమలకు శ్రీకారం
## క్యాంప్ కార్యాలయంలో కొత్త పరిశ్రమలకు సీఎం జగన్ శంకుస్థాపన

అమరావతి,నవంబర్29( విభారె) : పారిశ్రామిక రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెడుతోందని సిఎం జగన్ అన్నారు.. కలెక్టర్లు కూడా ఈ విషయంపై ప్రత్యేక దృష్టిపెట్టాల న్నారు.. పారిశ్రామిక వేత్తలకు అవసరమైన సహాయ సహకారాలను అందించాలని ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. రాష్ట్రంలో రూ1,0 72 కోట్ల విలువైన పరిశ్రమలకు క్యాంప్ కార్యాలయం నుండి వర్చువల్‌గా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ పరిశ్రమల ఏర్పాటుతో 21,079 మందికి ఉపాధి కలగనుంది. ఫుడ్ ప్రాసెసింగ్ విభాగంలో రూ.402 కోట్లతో నెల్లూరు జిల్లాలో ఎడిబుల్ ఆయిల్ గ్రి÷నైరీ ఎలాంట్, విజయనగరంలో నువ్వుల ప్రాసెసింగ్ యూనిట్లను సీఎం ప్రారంభించారు. కాకినాడ ప్రింటింగ్ క్లస్టర్, కర్నూలులోని ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో సిగాచి ఇండస్ట్రీస్ గ్రీన్‌ఫీల్డ్ ఫార్మాస్యూటికల్స్, ధాన్యం ఆధారిత బయో–ఇథనాల్ తయారీ యూనిట్లను ఆయన ప్రారంభించారు 386 ఎంఓయూలు గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్‌లో చేసుకున్నామని, 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు వేసుకున్నామని సిఎం జగన్ తెలిపారు. 6 లక్షల ఉద్యోగాల దిశగా అడుగులు వేస్తున్నాం. ఇవన్నీ నెలకొల్పేలా ప్రతినెలా సమీక్ష చేస్తూ పురోగతికోసం చర్యలు తీసుకున్నాం. 33 యూనిట్లు ఇప్పటికే ఏర్పాటై ఉత్పత్తులు ప్రారంభించాయి. 94 ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. మరికొన్ని ప్రారంభదశలో ఉన్నాయి. సీఎస్ ఆధ్వర్యంలో పారిశ్రామిక వేత్తలకు చేయూతనిస్తున్నాం. నెలకు కనీసంగా రెండు సమీక్షా సమావే శాలు వీటిపై జరుగుతున్నాయి. వేగంగా కార్యరూపం దాలుస్తున్నా యి. ప్రతి అడుగులోనూ కలెక్టర్లు చేయిపట్టి నడిపించాలి. ఈనాలు గున్నర సంవత్సరాల్లో 130 భారీ, అతిభారీ ప్రాజెక్టులు ఏర్పాటు చేయగలిగాం. 69 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 86 వేలవ ుందికి ఉద్యోగాలు ఇవ్వగలిగాం. ఎంఎస్‌ఎంఈ సెక్టార్‌లో ఎప్పుడూ చూడని అడుగులు వేశాం. కోవిడ్ సమయంలోకూడా కుప్పకూలి పోకుండా వారికి చేయూత నిచ్చాం.

# సిఎం పర్యటనకు ఏర్పాట్లు సిద్ధం

## జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డి


విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 29 – రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గురువారం అవుకు టన్నెల్ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిలతో కలిసి ఎఎస్ఎల్ సర్వే నిర్వహించారు. తొలుత హెలిప్యాడ్, సేఫ్ రూమ్, ఎల్ 1, ఎల్ 2, పైలాన్ ఆవిష్కరణ తదితర ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు.అనంతరం సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయని అప్పగించి పెండింగులో వున్న పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. సేఫ్ రూమ్ లో నిపుణులైన వైద్యులతో పాటు అవసరమైన మెడిసిన్స్ తో పాటు అంబులెన్సును కూడా సిద్ధంగా ఉంచుకోవాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ కలెక్టర్ ను ఆదేశించారు. ఎల్ 1, ఎల్ 2 లలో ఉన్న ప్రజా ప్రతినిధులను ముందుగానే జాబితా తయారు చేసుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కా ప్రణాళికతో విధులు నిర్వహించుకోవాలని ఆర్డీవో లను కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి పైలాన్ వరకు ముమ్మర పారిశుద్ధ చర్యలు తీసుకోవాలని డిపిఓను ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి అవుకు టన్నెల్ వరకు 600 మీటర్ల దూరం వున్న రహదారి వెంట ఆకర్షణీయ



రీతిలో అందంగా పూలతో అలంకరించాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ సూచించారు. హెలిప్యాడ్, పైలాన్ ప్రాంతాల్లో దుమ్ము లేకుండా వాటరింగ్ చేయించాలని అగ్నిమాపక అధికారులను ఆదేశించారు. కాన్వాయ్ ప్రయాణించే రహదారి గుంతలు లేకుండా చదును చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డిని ఆదేశించారు.జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని అధికారులకు కేటాయించిన విధులు పక్కా ప్రణాళికతో త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. సున్నితమైన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. సీఎం చేరుకునే మూడు గంటల ముందుగానే కేటాయించిన అధికారులు తమ తమ ప్రదేశాల్లో ఉండి విధులు నిర్వహించాలన్నారు ఆలస్యం అయ్యే కొద్ది సెక్యూరిటీ టైట్ చేస్తామన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, డిఆర్ఓ పుల్లయ్య, పోలీసు, రెవెన్యూ సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో మళ్లీ వచ్చేది జగన్ ప్రభుత్వమే

## మేనిఫెస్టో పథకాలు అమలు చేసిన ఘనత జగన్‌ది
## లోకేశ్ పాదయాత్ర ఓ కామెడీ షో మాత్రమే
## అనపర్తి పర్యటనలో మంత్రి అంబటి రాంబాబు వెల్లడి



అనపర్తి, నవంబర్ 29 మ్యానిపెస్టోలోని సంక్షేమ పథకాలన్నీ అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో బుధవారం అంబటి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'కరోనా కష్టకాలంలో ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వాలు అల్లాడిపోతుంటే ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమే వెనకడుగు వేయకుండా సంక్షేమ పథకాలు అమలుచేశారు. విద్య, వైద్యం విషయంలో సీఎం చాలా స్పష్టతతో ఉన్నారు. ప్రతీ పేద విద్యార్థి కార్పొరేట్ విద్య అభ్యసిస్తున్నాడంటే కారణం సీఎం జగన్మోహన్‌రెడ్డే. వెల్‌నెస్ సెంటర్ల ద్వారా ప్రతీ గ్రామంలోనూ వైద్యం అందుబాటులోకి వచ్చిందని అంబటి తెలిపారు. 'పోలవరం ప్రాజెక్టు ప్రారంభంపై ఎప్పుడు ఒక ముహూర్తమంటూ నేనెప్పుడూ చెప్పలేదు. గత ప్రభుత్వాలు చేసిన పనుల ఆధారంగా ఈ ఐదేళ్లలో పనులు పూర్తవుతాయనుకున్నాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డైరెక్టుగా వెళ్లి చూస్తే అక్కడ మొత్తం అవకతవకలే. ఏదేమైనా మళ్లీ మేమే అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పోలవరం ప్రాజెక్టు ప్రారంభించడం ఖాయం. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు ముసుగులో టీడీపీ కోవర్టుగా ఉన్న వ్యక్తి పురంధేశ్వరి అంటూ మండిపడ్డారు. లోకేష్ యువగళం పాదయాత్ర ఒక కామెడీ షో' అని అంబటి ఎద్దేవా చేశారు. 'ఎన్టీఆర్ మనవడు అన్న ఒకే ఒక్క కారణంతో రాజకీయాల్లో చెలామణి అవుతున్న వ్యక్తి లోకేష్. టీడీపీకి ఒక శనిలా దాపురించిన వ్యక్తి లోకేష్. రాష్ట్రం గురించి అవగాహన లేని ప్యాకేజ్ స్టార్ పవన్ కళ్యాణ్ అతనికి వత్తాసు పలుకుతున్నాడు. ప్రస్తుతం ఏపీలో ప్రజలంతా చాలా స్పష్టంగా ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్ళీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవడానికి సిద్ధంగా ఉన్నారని అంబటి తెలిపారు.

# నియోజకవర్గంలో తప్పులు తడకలతో ఉన్న ఓటర్ లిస్టు పై విచారణ చేయాలి..



## - కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వరరెడ్డి, బీటీ నాయుడు లు...

విభారె న్యూస్ నవంబర్ 29 ఎమ్మిగనూరు..జిల్లా టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్సీ బి.టి. నాయుడు ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇంఛార్జిలతో కలిసి కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టఆర్ శ్రీమతి డా.సృజన ని వారి ఛాంబర్ లో కలుసుకొని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఓటర్ లిస్టులో అవకతవకలు (చనిపోయిన, పెళ్ళైన, వేరే చోటికి షిఫ్ట్ అయిన, డబల్ ఓట్లు, ఫేక్ ఓట్లు) పై విచారణ చేసి వెంటనే తొలగించడానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి ఆధారాలతో సహా ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి అందజేశారు.

# సంపాదకీయం

గురువారం 30-11-2023

## ప్రజలకోసం పనిచేసే వారినే ఎన్నుకోవాలి !

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరుగబోతున్న వేళ ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఓటేయాలి. ముందుగా ఓటేయడానికి ఇల్లు వదిలి పోలింగ్ బూత్‌కు కదలాలి. ఓటు తమ ప్రజాస్వామ్య హక్కుగా గుర్తించాలి. ఎవరికి ఓటేయాలన్నది వారి ఇష్టం. అయితే ఓటు వేయడం మాత్రం బాధ్యతగా భావించాలి. ఈ దేశంలో ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రతి ఒక్కరూ ఓటేయడానికి రావాలి. ప్రలోభాలకు లొంగకుండా ఓటు కోసం కదలాలి. ఓ మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నా..తాము కోరుకున్న అభ్యర్థి గెలవాలన్నా ఓటేయాలి. ఓటేస్తే నాకేంటని ఆలోచించే మదదంబుద్ధి నుంచి బయటపడాలి. మన దేశంలో మనఓటు ద్వారానే ప్రభుత్వాలు ఏర్పడతాయని గుర్తించాలి. గెలిచిన వారు పాలకులుగా మనమీద స్వారీ చేయకుండా..వారిలో భయం ఉండాలంటే ప్రజలు చైతన్యం కావాలి. ప్రజల చెంతకు వచ్చి సమస్యలు విని పరిష్కారం చూపే వ్యక్తులను, పార్టీలనే గెలిపించుకోవాలి. ప్రజలకు భయపడి పాలన చేసేవారిని గుర్తించి ఓటేయాలి. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనతో పాటు, స్థానిక ఎమ్మెల్యేల పనితీరు, గుణగణాలను ఆలోచించాలి. ఏ పార్టీ అభ్యర్థి అయితే మనకు అందుబాటులో ఉంటాడో ఆలోచన చేయాలి. నిజానికి తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారా లేక..ఉన్న పాలననే అంగీకరిస్తున్నారా అన్నది ప్రజలు ఇచ్చే తీర్పుతో తేలిపోనుంది. ప్రజలు తాము ఆలోచించి ఎవరైతే మంచి పాలన ఇస్తారో అన్నది వివేచించి ఓటేయాలి. పాలన మన కళ్లముందే ఉంది. కెసిఆర్ పాలన ఎలావుంటే..బిజెపి పాలన ఎలావుంటో అన్నదే ఇక్కడ గీటురాయి. వారు రాష్ట్రంలో, కేంద్రంలో మంచి చేస్తున్నారా లేదా అన్నది చూడాలి. కాంగ్రెస్ ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన తరవాత అధికారంలో లేనేలేదు. కాబట్టి దాని గుణగణాలపై పదేళ్ల క్రితం ఉన్న డేటా ఆధారంగానే గుర్తించాలి. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగాటిఆర్ఎస్ తరవాత బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలు అవలంబించడమే గాకుండా నిరంకుశ నిజాం విధానాలను వంటబట్టించు కుంది. సిఎం ప్రజలను కలవాల్సిన అవసరం ఏముందన్న వితండవాదం తెరపైకి తెచ్చారు. ప్రజలు ఇలాంటి తలబిరుసు తనాన్ని భరించే స్థితిలో లేనట్లు స్పష్టమౌతున్నది. గత ఐదేండ్లలో జరిగిన పరిణామాలను ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. దళితులకు సీఎం పదవి ఆశచూపి దగా చేయటం, దళితులకు మూడు ఎకరాలు అంటూ ఆర్భాటంగా ప్రకటించడం..ఇంటికో ఉద్యోగం అంటూ ప్రకటన చేయడం..తరవాత నేను అలా అనలేదని చెప్పడం పాలకులుగా ఉన్నవారికి తగదు. ఇచ్చిన హామిని అమలు చేయలేక పోతే ఎందుకు చేయలేకపోతున్నారో చెప్పాలి. ఎస్సీ,ఎస్టీలకు ఇచ్చిన హామీలు నీటిమూటలుగా మారాయి. ఇక బీసీ వర్గాలను గొర్రెలు, బర్రెలు, చేపల పంపిణీ పేరిట దుబరాకు తెరలేపారు. అన్నింటికి మించి విద్యార్థులకు, నిరుద్యోగులకు కేసీఆర్ సర్కారు చేసిన అన్యాయం అంతా ఇంతా కాదు. ఉద్యోగాల భర్తీపట్ల ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ చూపిన నిర్లక్ష్యం గర్హనీయం. పేపర్ లీకులతో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న తీరుపై సర్వత్రా తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. దీనిని సమర్థంగా ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలం అయ్యింది. ఇతర రాష్ట్రాల్లో పేపర్ లీకేజీల వార్తలను ముందు పెట్టుకుని ఇక్కడి లేకేజీలను తక్కువగా చూపేందుకు యువరాజు నానా తంటాలు పడ్డారు. వ్యవసాయ విధానాల్లోనూ నిలకడ లేకపోవటం కూడా రైతన్నలను కలవరపరిచింది. రైతుబంధులో అవినీతి గురించి మాట్లాడడం లేదు. వందల ఎకరాలు ఉన్నవాళ్లకు, ఎన్ఆర్ఐలకు రైతుబంధు ఇచ్చి ప్రజాధనాన్ని కేసీఆర్ ప్రభుత్వం వృథా చేసింది. సన్నాలు పండించాలని ఒకసారి, వద్దని మరోసారి, వరివేస్తే ఉరే అంటూ అన్నదాతలను అయోమయానికి గురిచేసిన తీరు ప్రభుత్వ అసమర్థ విధానాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. పత్తి, పప్పు దినుసులు, చిరు ధాన్యాల సాగు విషయంలోనూ అస్పష్టత, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో అలసత్వంతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. కొంతమంది రైతులు కళ్లాల వద్దే ప్రాణాలు విడిచారు. పంటల బీమా అమలు చేయాలని రైతాంగం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో తక్షణ సహాయం అందక రైతులు విలవిలలాడిపోయారు. ఇక కౌలు రైతులను గుర్తించటానికి కూడా ప్రభుత్వం ఇష్టపడలేదు. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల్లో కౌలుదారులే అధికసంఖ్యలో ఉండటం శోచనీయం. ధరణితో అవస్థల పాలైన కుటుంబాలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ కాళ్ళరిగేట్టు తిరుగుతున్నా న్యాయం దొరకటం లేదు. బదిలీలు, పదోన్నతులు, రెగ్యులరైజేషన్ జరగక, సకాలంలో జీతాలు రాక ఉద్యోగులు నానా ఇక్కట్లకు గురయ్యారు. ఇవన్నీ ఎందుకు చెప్పాలంటే సమర్థ నాయకత్వం లేకపోవడం అన్నది గమనించాలి. తాము చేసిందే అభివృద్ధి, చేసిందే సరైనదన్న రీతిలో పాలకులు వ్యవహరించడం మూర్ఖత్వం. ప్రజలు ఏమను కుంటున్నారో తెలుసుకునే పరయత్నాలు ఈ పదేళ్లలో జరగలేదు. ప్రజలతో నేరుగా సంబంధాలు లేకుండా చేసుకున్నారు. కేవలం కార్పోరేట్, బిజనెస్ రంగాలతో మాత్రమే సంబంధాలు కొనసాగించారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచే కేసీఆర్ మోసాలను పసిగట్టడంలో తెలంగాణ మేధావి లోకం విఫలమైంది. ఇది తెలంగాణ సమాజానికి పెద్ద విషాదం. నూటికి 55 శాతం బీసీలు, మిగతా 30 శాతం ఎస్సీ, ఎస్టీలు కల్గిన తెలంగాణ సామాజిక సమూహాలను తప్పుదోవ పట్టించి, కేసీఆర్ కుటుంబ సభ్యులందరూ మోసాలకు పాల్పడ్డారు. పదేళ్లుగా వారే పదవులు అనుభవిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో కొట్లాడిన వారు అధికారానికి దూరంగా ఉండడం వల్ల ప్రజల ఆకాంక్షలు పాలనలో ప్రతిఫలించడం లేదు. కేసీఆర్ వర్గానికి చెందిన కొందరు మాత్రమే తెలంగాణలో కాంట్రాక్టర్లుగా, సబ్ కాంట్రాక్టర్లుగా అవతారమెత్తి ఆర్థికంగా, సామాజికంగా బలపడ్డారు. మిగతా తెలంగాణ సమాజమంతా మోసాలకు గురయ్యింది.

## వికసిత భారత్ సంకల్పయాత్రలో బిజెపి నాయకులు



భారత్ వికసిత సంకల్పయాత్రలో భాగంగా కేవలం కేంద్రసంక్షేమ పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా జరుగు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతిదగ్గుబాటిపురందేశ్వరి ఆదేశాలతో కర్నూలు జిల్లా అధ్యక్షులు కునిగిరినీలకంఠ సూచనలతో కోడుమూరు అసెంబ్లీ కో కన్వీనర్ వేల్పులగోపాల్ మాట్లాడుతూ గూడూరు రూరల్ మండలం ఆర్.ఖనాపురం గ్రామంలో కచ్చితంగా మానిటర్ తో సెంట్రల్ ప్రోగ్రాం గురించి ప్రజలకు తెలపాలని కోరారు ప్రభుత్వ అధికారులు కేంద్రప్రభుత్వ నిధులతో జరుగుతున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోలు వేసి పథకాలన్ని రాష్ట్ర ప్రభుత్వానివని ప్రజలను తప్పుదోవ పట్టించడాన్ని ప్రశ్నించగా జులకల్ గ్రామంలో మన భారత ప్రధాని నరేంద్రమోడి ఫోటోతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయడమైనది గూడూరు మండల ఓఖా ఉజ్వలగ్యాస్ యోజనలో భాగంగా నరేంద్రమోడీ ముఖచిత్రంతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయడమైనది కార్యక్రమంలో కేవలం భారత ప్రధాని శ్రీనరేంద్రమోడీ ఫోటోలను మాత్రమే ఉంచి కేంద్రం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి చెప్పి కార్యక్రమాలను గ్రామసర్పంచ్ లు నాయకులు కార్యకర్తలు ప్రజల దృష్టికి తీసుకువెళ్లే విధంగా వ్యవహరించాలని జాతీయ కబడ్డి క్రీడాకారుడు పొన్నకల్ గ్రామవాసి సీతారాములు కు సన్మానం చేయడమైనది ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ నాయుడు గూడూరు రూరల్ ఓబిసి మండల అధ్యక్షులు వెంకటేష్ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి తిమ్మరాజు జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు రాజు తదితరుల నాయకులు పాల్గొన్నారు.

## నందవరంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీర మణికంఠ స్వామి దేవాలయం...





విభారె న్యూస్ నవంబర్ 29 నందవరం..నందవరం లో దాతల సహకారంతో భూపాల్ గౌడ్ గురు స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో నూతన అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం జరుగుతున్నది. అందులో భాగంగానే స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సరం కార్తీక బహుళ విదియ 29 వ తేదీ బుధవారము నూతన విగ్రహాల ప్రాణ ప్రతిష్ట, పూజా కార్య క్రమాలను నిర్వహించారు. బ్రహ్మశ్రీ కోటేకల్లు మఠం పరమేశ్వర స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజ అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్ర మం రాత్రి భజన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్ర మమునకు ఎమ్మిగనూరు దేవాలయం నుండి రంగారెడ్డి గురుస్వామి, కాంత రెడ్డి స్వామిలు పాల్గొన్నారు. వారికి భూపాల్ గౌడ్ గురు స్వాముల ఆధ్వర్యంలో దృశ్యాలువతో సన్మానించారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కె.బాబు రావు...



విభారె న్యూస్ నవంబర్ 29 కర్నూలు జిల్లా ప్రతినిధి... భవన నిర్మాణ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో బాబురావు మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన ఇసుకకు నేటి ప్రభుత్వాలు వ్యాపారం చేస్తున్నాయని పాలకులు,వారి అనుచరులు వేలకోట్లు ఇసుకపై అక్రమ సంపాదన సంపాదిస్తున్నారని కృత్రిమ కొరత సృష్టించి భవన నిర్మాణ కార్మికులు, కార్పెంటర్లు, ప్లంబర్లు, ఎలక్ట్రీషన్లు మొదలగు వారి కుటుంబాల కడుపులు కొడుతున్నారని నేటి ప్రభుత్వాలు దొరికితే గాలిని కూడా బంధించి వ్యాపారం చేయాలని చూస్తున్నాయని నేటి ప్రభుత్వం పనికిరాని పథకాలు ప్రవేశ పెడుతుందని మీ బిక్ష మాకు అవసరం లేదని కార్మికులకు పని కల్పించి కార్మికులను ఆదుకోవాలని నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని నేటి ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని నేటి ప్రభుత్వం ప్రజలకు సాయం చేసే స్థితిలో లేదని కార్మికులకు పథకాలు కాదు పని కల్పించి ఆదుకోవాలని రాబోయే ఎన్నికలలో రాహుల్ గాంధీ ప్రధాని అయితే రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ మొదలగు రాష్ట్ర సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని బాబురావు తెలియజేశారు.

## దొంగేదొంగ అన్నతీరుగా వైసిపి వ్యవహారం

### ఇసిని కలిసి ఫిర్యాదు చేసినట్లు అచ్చన్న వెల్లడి

అమరావతి,నవంబర్29 వైసీపీ ప్రభుత్వ వైఖరి దొంగే దొంగ అన్న చందంగా ఉందని ఏపీ టీడీపీ చీఫ్ అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు చేశారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని టీడీపీ ప్రతినిధి బృందం కలిసింది. అనంతరం అచ్చెన్న మీడియాతో మాట్లాడుతూ... వ్యవస్థ మీ చేతుల్లో పెట్టుకొని ఓడిపోతామని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఏపీలో 8 జిల్లాల కలెక్టర్‌లు వైసీపీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని.. వారిపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫార్మ్ 6, 7, 8 డుప్లికేట్‌లపై తాము పట్టిన అప్లికేషన్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. పరిటాల సునీత 20 వేల ఓట్లు బోగస్ ఉన్నాయని చెపితే ఫామ్ 7 పెట్టమని కలెక్టర్ చెప్పారన్నారు. అదే జిల్లా ఉరవకొండలో మాత్రం 10 వేల ఓట్లు తీసేశారన్నారు. రెండు చోట్ల కలెక్టర్ ఒక్కరే అని చెప్పారు. 17 నియోజకవర్గాల్లో ఆధారాలతో సహా వైసీపీ ఓట్లు అక్రమాలపై ఫిర్యాదు చేశామన్నారు. 8 జిల్లాల కలెక్టర్‌లు చేస్తున్న తప్పులు అన్ని రికార్డ్ అవుతున్నాయ మీరు జాగ్రత్తగా ఉండాలన్నారు.

## విశాఖ నుంచే పోటీ చేస్తా

### అవసరమైతే కొత్త పార్టీ పెడతా
### డిసెంబర్ 2న విశాఖ మెగా జాబ్ మేళా
### సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ స్పష్టీకరణ



విశాఖపట్నం,నవంబర్29 ): వచ్చే ఎన్నికల్లో విశాఖ నుంచే పోటీ చేస్తానని... అవసరం అయితే కొత్త పార్టీ పెట్టే అవకాశం ఉందని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో బోగస్ ఓట్ల ఏరివేత ఖచ్చితంగా జరగాలన్నారు. డూప్లికేట్ ఓట్లు తొలగించాల్సిందే అని అన్నారు. నిజమైన ఓట్ల తొలగింపుపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జేడీ ఫౌండేషన్, నిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 2న విశాఖ మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు. జాబ్ ఫేర్‌కు 50కు పైగా కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. అక్కడే ఆఫర్ లెటర్‌లు కూడా ఇస్తామని చెప్పారు. కొంచెం వెనుకబడే అభ్యర్థులకు స్కిల్ డవలప్‌మెంట్ ప్రోగ్రావ్ం కూడా నిర్వహిస్తామన్నారు. పదో తరగతి ఆపై విద్యార్హత ఉన్న వారు ఎవరైనా జాబ్ ఫేర్‌కు హాజరు కావచ్చని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అవసరమైతే కొత్త రాజకీయ పార్టీని స్థాపించాలనే ఆలోచన తనకు ఉందని లక్ష్మీనారాయణ ప్రకటించారు. ఇప్పటికే పలుమార్లు ఆయన విశాఖ నుంచే పోటీ చేస్తానని ప్రకటించారు. ఇప్పుడు కూడా అదే చెబుతున్నారు. అయితే ఏ పార్టీలోనూ ఆయన చేరే అవకాశం లేకపోవడంతో సొంత పార్టీ పెట్టుకునే ఆలోచనలోకి చవచ్చారు. అవసరమైతే కొత్త రాజకీయ పార్టీ పెడతాన్నారు. రానున్న ఎన్నికల్లో తాను మరోసారి విశాఖ నుంచే పోటీ చేస్తానని స్పష్టం చేశారు. విశాఖలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఎన్నికల్లో బర్రెలక్క(శిరీష)కు మద్దతుగా ప్రచారం చేసి వచ్చిన ఆయన.. ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో కీలకంగా మారాలని భావిస్తున్నారు. ఫేక్ ఓట్ల ఏరివేత ఖచ్చితంగా జరగాలన్నారు. డూప్లికేట్ ఓట్లు తొలగించాల్సిందే అని అన్నారు. నిజమైన ఓట్ల తొలగింపుపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని వీవీ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో జనసేన తరపున విశాఖ నుంచి పార్లమెంట్ కు పోటీ చేశారు. మూడో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత పవన్ కల్యాణ్ సినిమాలు చేస్తున్నరన్న కారణం చూపి ఆయన పార్టీకి రాజీనామా చేశారు. తర్వాత స్వచ్ఛంద సంస్థ పెట్టుకుని వ్యవసాయ అంశాలపై పని చేస్తున్నారు. విశాఖలోనే మళ్లీ పోటీ చేయాలని నిర్ణయించుకున్న ఆయన పలు అంశాలపై స్పందిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేసు వేసి పోరాడుతున్నారు. అయితే ఆయన అన్నిపార్టీలనూ పొగుడుతూండటంతో ఎప్పటికప్పుడు ఆయన ఫలానా పార్టీలో చేరబోతున్నారన్న ప్రచారం జరుగుతూ వస్తోంది. బీఆర్ఎస్ పార్టీలో చేరుతారని ఏపీ అధ్యక్ష పదవి తీసుకుంటారని ప్రచారం జరిగింది. కేసీఆర్ నిర్ణయాలను పలుమార్లు ప్రశంసించారు. కానీ తర్వాత అలాంటిదేమీ లేదని ప్రకటించారు. ఓ సారి వైసీపీ అధినేత ను కూడా ప్రశంసించారు. దాంతో ఆయన వైసీపీలో కూడా చేరుతారని ప్రచారం జరిగింది. కానీ ఆ విషయాన్నీ ఆయన ఖండించారు. టీడీపీ లో చేరే విషయంపై ఎప్పుడూ రూమర్స్ రాలేదు కానీ మళ్లీ జనసేనలో చేరుతారన్న చర్చ అయితే జరిగింది. కానీ పవన్ ఆయనను ఆహ్వానించలేదు...ఆయన కూడా పవన్ ను పార్టీలోకి వస్తానని అడగలేదు. ఈ కారణంగా పెండింగ్ పడిపోయింది. చివరిగా ఆయన సొంత పార్టీ ఆలోచన చేస్తున్నారు. విశాఖలో జేడీ ఫౌండేషన్, నిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 2న విశాఖలో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## వైసిపి కేవలం స్టిక్కర్ల ప్రభుత్వం

### అల్లూరి జిల్లాలో అక్రమ బాక్సైట్ మైనింగ్ మాఫియా
### రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి



పాడేరు,నవంబర్29 : అల్లూరి జిల్లాలో అక్రమ బాక్సైట్ మైనింగ్ మాఫియా జరుగుతోందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వం కేవలం స్టిక్కర్లకు మాత్రమే పరిమితమైందన్నారు. కేంద్ర పథకాలకు స్టికర్లు వేసుకొని వైసీపీవీగా గొప్పలు చెప్పుకుంటున్నారని దగ్గపాటి పురందేశ్వరి పేర్కొన్నారు.బుధవారం నాడు అల్లూరిజిల్లా పాడేరులో పర్యటించారు. పాడేరులో నిర్మాణంలో ఉన్నా మెడికల్ కాలేజీ, 516ఇ హైవేని పరిశీలించారు. పాడేరు కుమ్మరిపుట్టులో కల్తీమందు తాగి మరణించిన రాజారావు కుటుంబాన్ని పరామర్శించారు. అల్లూరిజిల్లాలో మూడు నియోజక వర్గాల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీ అన్నివిధాలా వనరులను అందిస్తుందన్నారు. బీజేపీ ఆదివాసుల అభివృద్ధి కోసం మెడికల్ కాలేజీలు హైవేలు, గిరిజన యూనివర్సిటీ , ట్రైబుల్ మ్యూజియం నిర్మిస్తుందని చెప్పారు. ప్రధానమంత్రి ఆవాసయోజన కింద గిరిజనులకు ఇళ్లను నిర్మిస్తుందని తెలిపారు. చనిపోయిన వారిపేరు మీద భూములు రిజిష్టర్ చేసి వైసీపీ నాయకులు కుంబ రవిబాబు అక్రమమైనింగ్ చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ పర్యాటక రంగాన్ని బాగా అభివృద్ధి చేయొచ్చు , కానీ సంబంధిత మంత్రి ఏం చేస్తున్నారో తెలియడం లేదన్నారు.

# ఏపీలో హైవోల్టేజ్ పాలిటిక్స్...

## ఎన్నికల ఖర్చు ఆందోళన

విజయవాడ, నవంబర్ 29, (తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడూ ఊహించనంత హైవోల్టేజ్ పొలిటికల్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ సారి మూడు ప్రధాన పార్టీలు తలపడుతున్నాయి. రెండు జాతీయ పార్టీలతో బీఆర్ఎస్ హోరాహోరీ తలపడుతుంది. ఎవరు ముందున్నారు.. ఎవరు వెనుకబడ్డారన్న సంగతి పక్కన పెడితే.. చివరి బాల్ వరకూ విజయం కోసం ప్రయత్నించడమే కీలకం. ఆ దిశగా రాజకీయ పార్టీలు ఎక్కడా తగ్గడం లేదు. పూర్తి స్థాయిలో తమ ఎఫర్ట్స్ పెడుతున్నాయి. ఎప్పటికప్పుడు ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు కౌంటర్ ఇవ్వడానికి తగ్గడం లేదు. అదే? సమయంలో ఎలక్షనీరింగ్ విషయంలోనూ తమ సత్తా చూపిస్తున్నాయి. ఇప్పుడు ఎలక్షనీరింగ్ అంటే.. డబ్బులు ఖర్చు పెట్టడమే. తెలంగాణ రాజకీయాల్లో చివరి క్షణాల్లో మార్పులు తీసుకు రావడానికి రాజకీయ పార్టీలు చేయని ప్రయత్నాలు అంటూ లేవు. ఎంత తీవ్రంగా రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయనేది రైతు బంధు అంశంతోనే అర్థం చేసుకోవచ్చు. హరీష్ రావు వ్యాఖ్యల కారణంగా రైతు బంధు పంపిణీకి ఇచ్చిన అనుమతిని రద్దు చేస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. కానీ అసలు విషయం కంటే.. కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందనే ప్రచారం బీఆర్ఎస్ నేతలు విస్తృతంగా చేశారు. రేవంత్ రెడ్డి రాసినట్లుగా ఉన్న ఓ లెటర్, కొన్ని మీడియా సంస్థల క్లిప్పింగ్‌తో విస్తృతంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారం చేసింది. దీంతో రేవంత్ రెడ్డి ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని మండిపడాల్సి వచ్చింది. అయితే ఇక్కడ వాటిని నమ్మేవారు కూడా ఉంటారు బీఆర్ఎస్‌కు కావాల్సింది అదే. ఒక్క బీఆర్ఎస్ పార్టీకే కాదు.. ఏ పార్టీది అయినా అదే వ్యూహం. తప్పా ఒప్పా అన్నది కాదు. ప్రజల్ని నమ్మించగలిగి.. ఓటర్లను తమ వైపు తిప్పుకోవడమో.. లేదా.. ప్రత్యర్థి పార్టీకి వ్యతిరేకం చేయడమో కీలకంగా భావిస్తున్నారు. అందు కోసం.. తప్పొప్పులు అనే పారామీటర్స్ పెట్టుకోకుండా రాజకీయం చేస్తున్నారు. ఒకప్పుడు ఎన్నికల ప్రచారం అంటే.. పాంప్లెట్లు, గోడలపై పోస్టర్లు ఆ తర్వాత పత్రికల్లో ప్రకటనలు. వాటికే ఖర్చు తడిసి మోపెడవుతుంది. కానీ ఇప్పుడు కొత్త కొత్త ప్రచార పద్దతులు అందుబాటులోకి వచ్చాయి. అందులో మొదటిది డిజిటల్ ప్రచారం. యూట్యూబ్ , వెబ్ సైట్స్, యాప్స్ ఏది ఓపెన్ చేసినా తెలంగాణ పార్టీల ప్రకటనలే కనిపిస్తున్నాయి. సోషల్ మీడియా ప్రచారానికి ఇప్పటి వరకూ బీఆర్ఎస్ పార్టీ కనీసం పది కోట్ల వరకూ ఖర్చు పెట్టి ఉంటుందని అంచనా. కాంగ్రెస్ పార్టీ కూడా ఏ మాత్రం తగ్గలేదు. బీఆర్ఎస్ అంత కాకపోయినా దాదాపుగా ఎనిమిది కోట్లు ఖర్చుపెట్టి ఉంటాయని చెబుతున్నారు. యూట్యూబ్ యాడ్స్, వెబ్ సైట్ ప్రకటనలు ఇలా డిజిటల్ ప్రచారం కోసం పెద్ద ఎత్తున రాజకీయ పార్టీలు ఖర్చు పెట్టాయి. ఇక పత్రికా ప్రకటనల గురించి చెప్పాల్సిన పని లేదు. ప్రతి రాజకీయ పార్టీ ఫుల్ పేజీ ప్రకటనలు ఇస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి మేలు కలిగేలా కొత్తగా కర్ణాటక ప్రభుత్వం కూడా తెలంగాణలో ప్రకటనలు ఇచ్చింది. కానీ ఎక్కడా కాంగ్రెస్ ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడింది. తమ రాష్ట్రంలో అన్ని హామీలు అమలు చేస్తున్నామని చెప్పడమే ఉద్దేశం. ఈ ప్రకటనల ఖర్చు ఏ స్థాయిలో ఉంటుందో చెప్పడం కష్టం. పోలింగ్ వరకూ పత్రికల్లో ప్రకటనలు ఇచ్చుకునే అవకాశం ఉంది. అప్పటి వరకూ ఖర్చు పెడుతూనే ఉంటారు. ఇక బరిలో ఉన్నరాజకీయ పార్టీ అభ్యర్థి తాను గట్టిగా నిలబడ్డానని చెప్పుకోవాలని.. నిరూపించుకోవాని అనుకుంటే.. ఊహించనంత హంగామా చేయాలి. ర్యాలీలతో హోరెత్తించారు. సభలు.. సమావేశాలు పెట్టాలి. ఇలాంటి వాటికి అయ్యే ఖర్చు గురించి అంచనా వేయడం కష్టమే. ప్రధాన నేతలకు కొంత మంది అనుచరులు ఉన్నప్పటికీ.. ఎక్కువ మందిని రోజుకూలీ ఇచ్చి తెచ్చుకోవాల్సిందే. ప్రచారంలో జెండాలు పట్టుకుని తిరిగే వారందా దాదాపుగా రోజు కూలీలే. ఆ పార్టీ ఈ పార్టీ అనే తేడా లేదు. అన్ని పార్టీలు ఇష్టం వచ్చినట్లుగా ఖర్చు పెట్టేసుకుంటున్నాయి. ఎందుకంటే.. డూ ఆర్ డై ఎలక్షన్ లాగామారిపోయింది. తెలంగాణలో రాజకీయం రాజకీయంలా సాగుతోంది. దాడులు, దౌర్జన్యాలు, ఓటర్లజాబితాలో అవకతవకలు వంటి వివాదాలు లేవు. అయినా రాజకీయం హై వోల్టేజ్ పద్దతిలో సాగుతోంది. ఎందుకంటే అక్కడ ఉన్న పరిస్థితుల్ని చూస్తే దాడులు, దౌర్జన్యాలు చాలా కామన్. పోలీసు వ్యవస్థ పనితీరుపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఓటర్ల జాబితాలో అవకతవకలపై వస్తున్న ఆరోపణలు అన్నీ ఇన్నీ కావు. ఎలాగైనా రెండో సాగి గెలవాలని వైసీపీ.. అధికారం దక్కించుకోవాలని టీడీపీ, జనసేన కూటమి ప్రయత్నాలు చేస్తాయి. డూ అర్ డై అన్నట్లుగా తలపడతాయని చెప్పాల్సిన పనిలేదు. తెలంగాణలో ఉన్న పరిస్థితి రెండు, మూడింతలు ఎక్కువ ఉద్రిక్త పరిస్థితి.. అంతకు మించి ఖర్చులు కూడా ఉంటాయనడంతో సందేహం లేదు. అందుకే.. తెలంగాణ ఎన్నికల పరిస్థితిని చూస్తున్న వారికి.. ఏపీలో ఎన్నికలు ఎలా ఉంటాయోనన్న ఆసక్తి ఏర్పడుతోంది.

## వైకాపా దుమ్ము దులిపిన జనసేన సర్పంచ్

రాజోలు ,రాజోలు మండలం కాట్రేనిపాడు గ్రామంలో జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వైసిపి నాయకులు, అధికారులు సమక్షంలో కాట్రేనిపాడు జనసేన సర్పంచ్ అడబాల శ్రీనివాసరావు దుమ్ము దులిపివేసారు. గతంలో నాకు 500 రూపాయలు కరెంట్ బిల్లు వస్తే ఇప్పుడు ఐదు వేల రూపాయలు కరెంట్ బిల్లు వస్తుందని అందుకే మళ్ళీ జగన్ రావాలి. పొన్నమండ నుండి కాట్రేనిపాడు వరకు రోడ్డు ఎక్కడా గుంతలు లేవని అందుకే మరల జగన్ సీఎం కావాలని సెటైర్లు వేశారయన.

## స్కిల్ కేసు సీబీఐ కు అప్పగింత

### డిసెంబర్ 13 కు వాయిదా వేసిన హైకోర్టు

అమరావతి,స్కిల్ డెవలప్మెంట్ కేసును సీబీఐకి ఇవ్వాలని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. కొంత మందికి మాత్రమే నోటీసులు అందాయని మరి కొంతమందికి నోటీసులు అందలేదని పిటిషనర్ తరఫున న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకు వచ్చారు. 39 మంది ప్రతివాదులకు నోటీసులు ఇచ్చామని మిగతా వారి అడ్రస్ లు తప్పుగా ఉండటంతో అవి చేరలేదని రిజిస్ట్రార్ కోర్టుకు తెలిపారు. వీరికి పర్సనల్ నోటీసులు ఇవ్వటానికి పిటిషనర్ అనుమతి కోరారు. కొత్త అడ్రసులతో మళ్లీ ఫ్రెష్ నోటీసులు ఇవ్వటానికి కోర్టు అనుమతి ఇచ్చింది. తదుపరి విచారణ డిసెంబర్ 13కి వాయిదా వేసింది. ళ

## గన్నవరం టీడీపీ కార్యాలయం ప్రారంభం

గన్నవరం,గన్నవరం లో తెలుగు దేశం పార్టీ కార్యాలయాన్ని టీడీపీ ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవానికి జనసైనికులు టిడిపి కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవానికి జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి రామకృష్ణ, చలమల శెట్టి రమేష్ తదితరులు హాజరయ్యారు. యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ 1999 లో ఇదే పార్టీ కార్యాలయం పై టీడీపీ జెండా ఎగిరింది 2009 లో ను ఇదే కార్యాలయం పై టీడీపీ జెండా ఎగిరింది. 2024 లో కూడా వచ్చే ఎన్నికల్లో టీడీపీ శ్రేణులు తో సమిష్టి గా కలిసి పనిచేసి ఇదే పార్టీ కార్యాలయం పై టీడీపీ జెండా ఎగరేస్తాం. గన్నవరం లో టీడీపీ జెండా ఎగర వేయడమే కాకుండా అమరావతి లో కూడా టీడీపీ జెండా ఎగరేస్తాం . గన్నవరం టికెట్ గెలిపించి చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి కి కనుకగాఇస్తా అంటూ ధీమా వ్యక్తం చేసారు.

## డిసెంబర్ 2 న మేగా జాబ్ మేళ

విశాఖపట్నం ,జేడి ఫౌండేషన్ఢ నిపుణ డవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిశంబర్ 2 న సాంకేతికా ఇంజనీరింగ్ కళాశాలలో మెగా ఎంప్లాయిమెంట్ ఫేర్ ఏర్పాటు చేస్తున్నాని వి.వి లక్ష్మీనారాయణ అన్నారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జాబ్ ఫేర్ కు 50 కు పైగా కంపెనీలు పాల్గొంటున్నాయి. అక్కడే ఆఫర్ లెటర్ లు కూడా ఇస్తాము. కొంచె వెనుకబడే అభ్యర్ధులకు స్కిల్ డవలప్మెంట్ ప్రోగ్రామ్ కూడా నిర్వహిస్తాము. పదో తరగతి ఆపై విద్యార్హత ఉన్న వారు ఎవరైనా జాబ్ ఫేర్ కు హాజరు కావచ్చాని అన్నారు.రాజకీయాలపై అయన మాట్లాడుతూ విశాఖ నుంచే పోటీ చేస్తాను

## ఉద్యోగుల లెక్కల ఆరా తీస్తున్న ఎన్నికల సంఘం

నెల్లూరు, నవంబర్ 29, మరో నాలుగునెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. వాటితో పాటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. అందుకే ఏపీలోనూ ఎన్నికల సంఘం ఎన్నికల సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే ఓటర్ల జాబితా సవరణ చేస్తోంది. దీనిపై వచ్చే వివాదాల సంగతి పక్కన పెడితే ఎన్నికల సిబ్బంది ఎంపికపై ఈసీ దృష్టి పెట్టింది. అందులో భాగంగా ఎన్నికల నిర్వహణలో పాలు పంచుకునే ఉద్యోగుల వివరాలను ఈసీ కో?ంది. జిల్లాల్లోని అన్నిశాఖల వివరాలు, కేటగిరీల వారీగా పంపాలని కోరారు. అన్నిశాఖల అధికారులతోపాటు ఎన్నికల సంఘం ఆదేశాలతో విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయుల వివరాలు కేటగిరీలవారీగా సేకరించి పంపనున్నారు. ఏపీ ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ అంశంలో ఉపాధ్యాయుల్ని దూరం పెట్టాలని అనుకుంటోంది. అందు కోసం 2022 నవంబరు 29న విద్యా హక్కు చట్టంలోని నిబంధనలకు వైసీపీ ప్రభుత్వం సవరణలు చేసింది. టీచర్లకు బోధన, విద్యా సంబంధిత అంశాలు మినహా ఎలాంటి బోధనేతర పనులు అప్పగించకూడదంటూ అప్పట్లో జీవో జారీచేసింది. ఒకవేళ ఏవైనా తప్పనిసరి పరిస్థితులు ఏర్పడి అదనపు సిబ్బంది అవసరమైతే... అన్ని శాఖల ఉద్యోగులను వినియోగించిన అనంతరం అవసరమైతే మాత్రమే టీచర్ల సేవలు వాడుకోవాలని స్పష్టంచేసింది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఉపాధ్యాయులే ఎక్కువగా కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ఉంటారు. అందుకే ఈసీ ప్రత్యేకంగా ఈ విషయాన్నితన ఉత్తర్వుల్లో పేర్కొంది. 2024 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఉపాధ్యాయులను పీవోలుగా, ఏపీవోలుగా, ఇతర పోలింగ్ అధికారులుగా విధుల్లోకి తీసుకోవడంపై సంసిద్ధత జాబితాను సిద్ధం చేయాలంటూ ఎంఈవోలను కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆ వివరాలు క్యాడర్‌వైజ్‌గా డిసెంబరు 25లోపు జిల్లా ఎన్నికల అధికారికి పంపాలని జిల్లా ప్రజాపరిషత్, మున్సిపల్, మోడల్ స్కూల్, ఇతర పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు పంపారు.మరో వైపు కారణాలు ఏవైనా టీచర్లకు ఎన్నికల విధులు అప్పగించేందుకు ఏపీ ప్రభుత్వం వ్యతిరేకంగా ఉంది. అందుకే టీచర్లకు బదులుగా సచివాలయ సిబ్బందిని ఎన్నికలకు వినియోగించుకోవాలని ఈసీకి సూచించే అవకాశం ఉంది. అయితే నిబంధనల ప్రకారం.. బోధనేతర పనులు అప్పగించకూడదని ఏపీ ప్రభుత్వం చేసిన చట్టం ఏపీకే పరిమితం. ఎన్నికల సంఘానికి వర్తించదు. ఎన్నికల విధుల నుంచి ఎవరికైనా మినహాయింపు ఇవ్వాలంటే ఎన్నికల కమిషనే దానిపై నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల నుంచి ఎంత మంది ఉద్యోగులు అందుబాటులో ఉన్నారు....ఎంతమంది ఎన్నికల విధులకు అవసరం అనే అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఎవరికైనా మినహాయింపు ఇవ్వాలా వద్దా అనేది ఎన్నికల కమిషన్ నిర్ణయిస్తుంది. అంటే ఎన్నికల విధుల్లో ఎంత మంది సిబ్బంది అవసరం, ఏఏ క్యాడర్ ఉద్యోగులు అవసరం, ఏఏ క్యాడర్ ఉద్యోగులకు ఏఏ విధులు కేటాయించాలి వంటి అంశాల్లో కేంద్ర ఎన్నికల సంఘమే తుది నిర్ణయం. అందుకే ఖచ్చితంగా ప్రభుత్వం ఎన్నికల సంఘం వద్ద అభ్యంతరం వ్యక్తం చేస్తుందని భావిస్తున్నారు. మరో వైపు ఎన్నికలను మ్యానిప్యులేట్ చేయడానికే వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థను ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకు వచ్చారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తిగా గందరగోళంగా మారడానికి వారే కారణం అంటున్నారు. సచివాలయ సిబ్బందిని బీఎల్‌వోలుగా నియమించారని .. వాలంటీర్ల సాయంతో వారు దొంగ ఓట్లు చేర్చడం... ఇతర ఓటర్లను తీసేయడం వంటివి చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఏపీలో పోలింగ్ సిబ్బంది నియామకం కూడా వివాదాస్పదం అయ్యే అవకాశాలు ఉన్నాయి. అంశంపై సిటిజన్స్ ఫర్ డెమెక్రసీ సంస్థ తరపున మాజీ స్టేట్ ఎలక్షన్ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలు చేశారు.

## మొదటి వారం నుంచి ప్రజాక్షేత్రంలోకి బాబు



కాకినాడ, నవంబర్ 29,స్కిల్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టు తరువాత దాదాపు రెండున్నర నెలల పాటు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు స్టాండ్ స్టిల్ కు వచ్చేశాయి. ఆ పార్టీ మొత్తం చంద్రబాబు అక్రమ అరె?స్టునకు నిరసనలు, ఆందోళనలలో నిమగ్నవైపోయింది. మధ్యలో రాజమహేంద్రవరం జైలు వద్ద జనసేన అధినేత పవన్ కల్యాణ్ తమ పార్టీ తెలుగుదేశం తో కలిసే ఎన్నికలకు వెడుతుందని ప్రకటించడం, ఆ తరువాత సమన్వయ కమిటీల ఏర్పాటు, వాటి సమావేశాలు, ఉమ్మడి మేనిఫెస్టో కమిటీలు ఇలా వరుస కార్యక్రమాలు జరిగినా క్షేత్రస్థాయిలో, ప్రజా సమస్యలపై ఆ పార్టీ శ్రేణులు, నేతలు కాన్ సన్ ట్రేట్ చేయలేదనే చెప్పాలి. మొత్తం పార్టీ దృష్టంతా చంద్రబాబు న్యాయపోరాటంపైనే కేంద్రీకృతమైపోయింది. ఈ తరుణంలో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయిలు మంజూరు చేయడంతో ఇక ఇప్పుడు తెలుగుదేశం క్షేత్రస్థాయిలో యాక్టివ్ కావడంపై దృష్టిపెట్టింది. తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ఆరంభం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం శ్రేణుల్లో జోష్ పెరిగింది. దీనికి తోడు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కూడా నిజం గెలవాలి యాత్రను త్వరలోనే ప్రారంభించనున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనస్తాపానికి గురై మరణించిన వారి కుటుంబాలను పరామర్శించడానికి నిజం గెలవాలి పేరుతో నారా భువనేశ్వరి యాత్రచేపట్టిన సంగతి తెలిసిందే. చంద్రబాబు విడుదల కావడం, ఆయన నేత్ర చికిత్స, వైద్యపరీక్షలు వంటి కారణాలతో ఆమె యాత్ర కూడా తాత్కాలికంగా ఆగింది. అయితే ఇప్పుడు ఆమె నిజం గెలవాలి యాత్రను తిరిగి ప్రారంభించనున్నారు. వారానికి మూడు రోజుల పాటు ఆమె పర్యటన ఉండేలా కార్యక్రమాన్ని రూపొందించి అందుకు రూట్ మ్యాప్ కూడా సిద్ధం చేస్తున్నారు. అయితే తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు పర్యటనలు ఎప్పటి నుంచి మొదలౌతాయన్న విషయంపై ఇంకా క్లారిటీ రాలేదని అంటున్నారు. సుప్రీం కోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఆ తీర్పు వెలువడే వరకూ చంద్రబాబు పర్యటనలపై స్పష్టత వచ్చే అవకాశం లేదని చెబుతున్నారు. వాస్తవానికి చంద్రబాబుకు మధ్యంతర బెయిలు సందర్భంగా విధించిన షరతుల గడువు ముగిసిపోయింది. ఆ తరువాత నుంచి ఆయన ప్రచారానికి, పర్యటనలకు ఎటువంటి షరతులూ ఉండవు. అయితే సుప్రీం కోర్టులో ఆయన క్వాష్ పిటిషన్ పై తీర్పు కూడా దాదాపుగా అదే రోజున వెలువడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఎందుకంటే గురువారం ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు పిటిషన్ పై సుప్రీంలో విచారణ ఉంది. దాని కంటే ముందుగానే క్వాష్ పై తీర్పు వెలువరిస్తామని సుప్రీం బెంచ్ తెలిపిన సంగతి విదితమే.క్వాష్ పై సర్వోన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించిన తరువాతనే చంద్రబాబు ప్రజాక్షేత్రంలోకి రావాలని భావిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇలా ఉండగా ఆయన మధ్యంతర బెయిలు ఆంక్షలు ముగిసిన అనంతరం గురువారం తిరుమల వెళ్లి శ్రీవారి దర్శనం చేసుకుంటారు. సుప్రీంకోర్టులో క్వాష్ పై సానుకూల తీర్పు వచ్చిన తరువాత చంద్రబాబు కార్యాచరణ ప్రారంభమౌతుందని చెబుతున్నాయి. అందులో భాగంగా జనసేనాని పవన్ కల్యాణ్ తో కలిసి భారీ బహిరంగ సభలలో చంద్రబాబు ప్రసంగిస్తారని చెబుతున్నారు. వాటిలో తొలి సభను గ్రాండ్ గా నిర్వహించేందుకు ఇప్పటికే తెలుగుదేశం సన్నాహాలు చేస్తున్నది. హిందుపురం ఎమ్మెల్యే బాలయ్య సహా తెలుగుదేశం, జనసేన ముఖ్య నేతలంతా ఈ సభలో పాల్గొని ఇరు పార్టీలూ వచ్చే ఎన్నికలలో సమష్టిగా పని చేస్తున్నాయన్న సంకేతాలు ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నట్లు చెబుతున్నాయి. ఈ సభా వేదిక నుండే ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటించే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు.

## శ్రీవారి దర్శనం చేసుకున్న నటుడు సాయి ధరమ్ తేజ

తిరుమల,హీరో సాయిధరమ్ తేజ్ తిరు మల తిరుపతి దేవస్థానాన్ని సందర్శించారు. కలియుగ దైవం శ్రీ వేంక టేశ్వరు డి దర్శనం చేసుకున్నారు. స్వామి వారి నైవే ద్య విరామ సమయంలో సాయిధ రమ్ తేజ్ స్వామి వారి సేవలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మం డపంలో వేద పండితులు సాయిధర మ్ తేజ్కు వేద ఆశీర్వాదం అందించ గా.. ఆలయ అధికారులు పట్టు వస్త్రం తో సత్కరించి స్వామివారి తీర్థప్రసా దాలు అందజేశా రు.అనంతరం ఆల య వెలుపలకు వచ్చిన సాయిధ రమ్ తేజ్ మీడియాతో మాట్లాడారు. స్వామి వారికి థాంక్స్ చెప్పుకోవడానికి వచ్చా నని అన్నారు.మా వరుణ్ బాబు పెళ్లి బాగా జరిగిందని,మా తమ్ముడు సిని మా విడుదలైందని,అందుకే స్వామి వారికి కృత జ్ఞతలు చెప్పుకుందామని వచ్చానని,తన నెక్ట్స్ సిని మా సంక్రాంతి తరవాత ప్రారంభమ వుతుందని.. సంపత్ నంది దర్శక త్వంలో తెరకెక్కుతుందని తేజూ వెల్లడించారు.

## కోర్టు ధిక్కరణ

### ఐఏఎస్ లకు జైలు శిక్ష

విజయవాడ, నవంబర్ 29, కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని ఇద్దరు ఐఏఎస్‌లకు నెల రోజుల జైలు శిక్ష విధిస్తూ ఏపీ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఐఏఎస్ అధికారులు జె. శ్యామలరావు, పోలా భాస్కర్‌కు జైలు శిక్ష విధించింది. ఇద్దరు ఐఏఎస్‌లకు రూ. వెయ్యి చొప్పున జరిమానా కూడా విధించారు. నీరు-చెట్టు అంశంపై హైకోర్టు ఆదేశాలను ధిక్కరించారని హైకోర్టు తేల్చింది. వచ్చే నెల 8లోపు రిజిస్ట్రార్ జ్యుడీషియల్ వద్ద లొంగిపోవాలని హైకోర్టు ఆదేశించింది. 2019 ముందు రాష్ట్రంలో జరిగిన నీరు-చెట్టు పనుల బిల్లులు కూడా ఇప్పటికీ చెల్లించలేదు. అవన్నీ చాలావరకు చిన్న మొత్తాలే. వీరంతా కోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం ఆదేశించినా బిల్లులు చెల్లించకపోవడంతో కోర్టు ధిక్కరణ కేసులూ నమోదయ్యాయి. ఈ ధిక్కరణ కేసులకు సంబంధించినవే ఇంకా రూ.270 కోట్ల మేర చెల్లించాల్సి ఉంది. ఇవికాక మరో రూ.400 కోట్లకు పైగా పెండింగ్ బిల్లులు ఉన్నాయి. వాటిని తక్షణమే చెల్లించాలని కాంట్రాక్టర్లతో పాటు బిల్డర్ల అసోసియేషన్ వరుసగా వినతులు సమర్పిస్తున్నా చెల్లించలేదు. రహదారులు భవనాల శాఖ గత ఆర్థిక ఏడాదిలోనే బిల్లులు చేసి చెల్లించాల్సిన బకాయిలు రూ.332 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. బడ్జెట్ మంజూరు లేక దాదాపు రూ.500 కోట్ల బిల్లులు సీ.ఎఫ్.ఎమ్.ఎస్.లో అప్‌లోడ్ చేయలేదు. పంచాయతీరాజ్‌శాఖలోనూ రూ.430 కోట్ల వరకు చెల్లింపులు చేయాల్సి ఉంది. వీటికి చెల్లింపులు చేయకపోవడంతో బాధితులు కోర్టుకు వెళ్లారు. చెల్లించాలనికోర్టు తీర్పు ఇచ్చినా చెల్లించకపోగా.. ఎంపిక చేసుకున్న కొందరికే మంజూరు చేస్తూ.. మిగిలిన వారి విషయంలో వివక్ష చూపుతోంది. హైకోర్టు జోక్యంతో కొంతమందికి ఉపశమనం లభించినా.. ప్రభుత్వం బిల్లులను చెల్లించలేదంటూ హైకోర్టులో దాఖలైన కోర్టు ధిక్కరణ వ్యాజ్యాల సంఖ్య వేలల్లో ఉంది. నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ ప్రకారం.. 2023 అక్టోబర్ 23 వరకూ దేశ వ్యాప్తంగా లక్షా 17 వేల 324 కోర్టు ధిక్కరణ కేసులు హైకోర్టుల్లో పెండింగ్‌ల్లో ఉన్నాయి. ఇందులో అత్యధికంగా అలహాబాద్ హైకోర్టులో 25 వేల 719 ధిక్కరణ కేసులుంటే.. రెండో స్థానంలో ఉన్న ఏపీ హైకోర్టులో 13 వేల 312 ధిక్కరణ కేసులు ఉన్నాయి. గతంలో కోర్టు ధిక్కరణ కేసుల్లో పలువురు ఐఏఎస్‌లకు ఇలాగే శిక్షలుపడ్డాయి. అయితే డివిజన్ బెంచ్ కు వెళ్లి ఎలాగోలా బయటపడ్డారు. శిక్షలు పడిన తర్వాత కోర్టు ఉత్తర్వులు అమలు చేసి బయపడ్డారు. ఇప్పుడు కూడా అదే చేస్తారా లేకపోతే.. జైలుకు వెళ్తారా అన్నది చూ?డాల్సి ఉంది.

## నకిలీ ఓట్లపై మంత్రుల పిర్యాదు

అమరావతి,ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాని వైసీపీ మంత్రులు జోగి రమేష్,మెరువ నాగార్జున,ఎమ్మెల్సి అప్పి రెడ్డి,ఎమ్మెల్యే మల్లాది విష్ణుబుధవారం కలిసారు. నకిలీ ఓట్లు, పలుచోట్ల ఓట్ల తొలగింపు ఏపీ - తెలంగాణలో ఓట్లు కలిగి ఉండటంపై ఫిర్యాదు చేసారు.తరువాత మంత్రి మెరుగ నాగార్జున మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలని చెప్పారు. ఏపీ,తెలంగాణలో రెండు చోట్ల 16 లక్షలు ఓట్లు ఉన్నాయి.వాటిని ఒకే చోట ఉండేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసాము. తెలంగాణ ఎన్నికల అయిపోయిన వెంటనే అక్కడ ఓటు క్యాన్సిల్ చేసుకొని ఆంధ్రప్రదేశ్లో నమోదు చేసుకోవాలని చూస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనం కోసం ఒకే చోట ఒకే ఓటు ఉండాలి. వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యం కాపాడుతుంది. విలువలేని పత్రికలు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.పూర్తి ఆధారాలతో ఎలక్షన్ కమిషనర్ ఇచ్చాము. చనిపోయిన, విదేశాలలో ఉన్న వారికి ఇక్కడ ఓట్లు ఉన్నాయి. రాష్టంలో చావలేక ఉద్యోగస్తులని చంద్రబాబు అడ్డుపెట్టుకుంటారని అన్నారు.మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా ఇంపార్టెంట్. ఒక వ్యక్తికి ఒకే చోట ఓటు ఉండాలి.చాలా చోట్ల రెండు మూడు ఓట్లు అనేక ప్రాంతాలలో ఉన్నాయి. దాని మీద ఫిర్యాదు చేసాము. తెలంగాణలో ఓటు వేసి మళ్ళీ ఆంధ్రప్రదేశ్ లో ఓటు వేసే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారు. వాళ్ళ మీద చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసాము. లక్షలు ఓట్లు ఇక్కడ నమోదు చేయాలనీ టీడీపీ,జనసేన పార్టీలు చూస్తున్నాయి. లక్షలు ఓట్లు తొలగించారు,లేదా చేర్చారు అని కొన్ని మీడియా సంస్థలు అబద్దాలు రాస్తున్నారు. టీడీపీ ఓడిపోతుంది తెలిసి ముందుగానే ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.

## షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు...



విభారెన్యూస్ నవంబర్ 29కర్నూలు(జిల్లాప్రతినిధి).. ఆదివారం షష్టి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి విశేషమైన రోజు..ఈరోజు శ్రీ స్వామి వారిని ఆరాధించిన విశేషమైన ఫలితాలుకలుగుతాయి.. అభిషేకం -200/-సుబ్రహ్మణ్య హోమం-3,500/-సంప్రదించండి: -శ్రీధర్ శర్మ -7995202082దేవాలయం ఫోన్‌పేగూగుల్‌పే నెంబర్:8896123777.

## గురువారం సంకటహార చతుర్థి సందర్భంగా వినాయక స్వామికి విశేష పూజలు..

విభారె న్యూస్ నవంబర్ 29 కర్నూలు (జిల్లా ప్రతినిధి)..గురువారం కార్తీక కృష్ణ చవితి సంకటహార చతుర్థి.ఉదయం 07 గంటల నుండి అభిషేకాలు జరుగును. 9:30 గంటలకు మహా గణపతి హోమం జరుగును.సాయంకాలం6:00గంటలకు సంకటహరచతుర్థి వ్రతం జరుగును.. అభిషేకం -200/-మహాగణపతిహోమం - 2500/-సంకటహర చతుర్థి వ్రతం - 200/-హోమం సంకల్పం - 116/-సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లుప్రహ్లాద శర్మ8985806794దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

## ఘనంగా టౌన్ బ్యాంక్ చైర్మన్ 54వ జన్మదిన వేడుకలు....



విభారె న్యూస్ నవంబర్ 29 ఎమ్మిగనూరు...బుధవారం రోజు పట్టణం నందు టౌన్ బాంక్ లో టౌన్ బ్యాంక్ చైర్మన్ యు కె రాజశేఖర్ 54 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు,బ్యాంకు సిబ్బంది చైర్మన్ యు కె రాజశేఖర్ కు పూలమాలలు వేసి,పుష్ప గుచ్చాన్ని అందించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ సీఈఓ గంగాధర్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు సయ్యద్ చాంద్, వడ్డే రంగన్న,రాజాక్, బుడ్డప్ప, శ్రీరామ్, మహానందయ్య శెట్టి,పల్లవి రాజశేఖర్,, బ్యాంక్ సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ.

**- టిడిపి పథకాలను ప్రజలకు వివరిస్తున్న బీ.వీ. జయ నాగేశ్వరరెడ్డి...**



విభారె న్యూస్ నవంబర్ 29 ఎమ్మిగనూరు..జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాబు ష్యూరీటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మాజీ శాసన సభ్యులు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి నందవరం మండలంలోని మండల హెడ్ క్వాటర్ నందవరం బిసి కాలనిలో నందవరం మండల, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని బిసి కాలనిలో పర్యటించి గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని రాబోవు రోజులలో టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే సూపర్ 6 పథకాల ద్వారా వచ్చే బెనిఫిట్స్ గురించి ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు వివరించారు.

# సంక్షేమం,అభివృద్ధే జగనన్న లక్ష్యం ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి.



విభారె న్యూస్ నవంబర్ 29 ఎమ్మిగనూరు.బుధవారం రోజు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని 18వ,19వ వార్డు సచివాలయం కోడ్ (21018015) పరిధిలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.వార్డు పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి నాలుగున్నారేళ్ల లో లబ్ధిదారులు పొందిన సంక్షేమ పథకాలను గణంకాలతో సహా వివరించి సంబంధించిన కరపత్రాలను అందజేశారు.ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీల మేరకు నవరత్నాల పథకాలను అమలు చేస్తూ ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చుతున్నారన్నారు. పార్టీలకతీతంగా ఒక్క పైసా అవినితి లేకుండా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తుండటం హర్షణీయమన్నారు. దీంతో ఆయా కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి తీసుకొచ్చిన వలంటీర్,సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఇంకా అర్హత ఉండి పథకాలు అందనివారూ ఎవరైనా ఉంటే వలంటీర్ల ద్వారా దరఖాస్తులను సచివాలయాల్లో అందజేస్తే పథకాలు మంజూరవుతాయన్నారు. కాగా వార్డు పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు, రోడ్ల, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తామని ఎర్రకోట జగనన్న వారికి హామీ ఇచ్చారు.పట్టణంలో మంచినీటి సమస్య లేకుండా ఉ ఒడేందుకుగాను ఐఏబీ స్కీం కింద రూ. 142 కోట్లతో జీడీపీ నుంచి నీటిని పంపింగ్ చేసేందుకు నిర్మాణ పనులను వేగవంతం అయ్యేలా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి చర్యలు తీసుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్, పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డిఈఈ, టౌన్ బ్యాంక్ చైర్మన్, పట్టణ జె సి ఎస్ కన్వీనర్లు, కౌన్సిలర్లు, ఇన్ ఛార్జ్ లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## తొలగించిన కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలి....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-నవంబర్ 29 తొలగించిన మున్సిపల్ కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలని, వికెఆర్ కాంటాక్ట్ ఏజెన్సీ నుండి కార్మికులకు రావలసిన ప్రావిడెంట్ ఫండ్ బకాయిలను రాబట్టాలని, ఫిబ్రవరి నెల హెల్త్ అలవెన్స్ వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,పట్టణ,మండల అధ్యక్షులు నక్కీశ్రీకాంత్,పి.రామాంజనేయులు,పిఎన్ఆర్ జిల్లా కార్యదర్శి కోయిలకొండ నాగరాజు డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు చైర్మన్ సప్తశైల రాజేష్ మరియు కమిషనర్ వెంకటరామిరెడ్డి లకు డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో పని చేస్తూ మరణించిన కార్మికుల స్థానంలో మరియు ఆప్కాస్ లో 60 సంవత్సరాలు నిండి రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధులలోకి తీసుకున్నారని దాదాపు సంవత్సరం తర్వాత వారి పేర్లు ఆప్కాస్ లో నమోదు కాలేదన్న కారణంగా అర్ధాంతరంగా తొలగించారని అప్పటి నుండి వారి కుటుంబాలు ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని కనుక వెంటనే వారిని విధులలోకి తీసుకోవాలన్నారు.వికెఆర్ కాంట్రాక్టు ఏజెన్సీ ఉన్న సమయంలో సదరు కాంట్రాక్టర్ నుండి కార్మికుల పీఎఫ్ ఖాతాలకు జమ కావలసిన ప్రావిడెంట్ ఫండ్ డబ్బులు ఇంతవరకు జమ కాలేదని వాటిని వెంటనే కాంట్రాక్టర్ నుండి కార్మికుల ఖాతాలకు జమ చేయించాలని అన్నారు. కార్మికులకు సంబంధించిన పేర్ల వివరాలు ఆప్కాస్ కు తప్పుల తడకగా పంపడం వలన పిఎఫ్ సమస్యలతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రావిడెంట్ ఫండ్ ఏ కార్మికుడి ఖాతాలో ఎంత ఉందో తెలియడం లేదని విజయవాడ ఆప్కాస్ కార్యాలయంలో సంప్రదించినప్పుడు వికెఆర్ కాంట్రాక్టు ఏజెన్సీ వంతు పిఎఫ్ ఫండ్ జమ చేయలేదన్న విషయం బయటపడింది అన్నారు.పారిశుధ్య కార్మికుల హెల్త్ అలవెన్స్ బిల్లు అధికారులు సకాలంలో పెట్టనందున ఫిబ్రవరి నెలలో రావలసిన హెల్త్ అలవెన్స్ ఇంతవరకు రాలేదన్నారు.ఈ గందరగోళ పరిస్థితులు పోవాలంటే వేతనాలు,పిఎఫ్ లకు సంబంధించి ఏ నెలకు ఆ నెల పే స్లిప్పులు కార్మికులకు ఇవ్వాలన్నారు.అధికారుల తప్పిదాలకు కార్మికులు బలవుతున్నారని పై సమస్యల పై కమిషనర్ దృష్టికి పదే పదే తెస్తున్నా చలనం లేదని వినతి పత్రాలను చెత్త బుట్టలో వేసే విధానం విడనాడి ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని లేనియెడల పోరాటం తప్పదని దీనికి కమిషనరే బాధ్యత వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కుల్లాయప్ప,పెద్దఎల్లయ్య, గోవిందు,యేసు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో త్రాగునీటి కోసం చైర్ పర్సన్ కు వినతిపత్రం

**చల్లా వెంకటేశ్వర్లు. వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 29- నంద్యాల పట్టణం లో త్రాగు నీటి సరఫరా సరిగ్గా లేక కాలనీల యందు గొడవలు జరుగుతున్నాయని చల్లా వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం లో చైర్ పర్సన్ మాబున్నీసా కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం ఆరు గంటల నుంచి మినుమమ్ ఆరు గంటల పాటు నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రాంతాల్లో అరగంట. గంట మాత్రమే విడుదల చేస్తున్నారని విమర్శించారు. నీటి కోసం ప్రజలు మధ్య కొట్లాటలు జరుగుతున్నాయని తెలిపారు. కావున ఆదికారులు రాజకీయ నాయకులు గమనించి ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో . ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ నంద్యాల ఉపాధ్యక్షులు సంపంగి శివ భాస్కర్ దేరంగుల వెంకటరమణ సుబ్బరాయుడు సులోచన తదితరులు పాల్గొన్నారు.

## రండి రిజిస్ట్రేషన్లు తెరిచే ఉన్నాయి :రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 29- రాష్ట్ర వ్యాప్తంగా మొట్టమొదటి సారి జరుగుతున్న క్రీడా టోర్నమెంట్ లో రిజిస్ట్రేషన్లు తెరిచి ఉన్నాయని ఆసక్తి కలిగిన విద్యార్థులు రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని సూచించారు. బుధవారం గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఉన్న విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా ఆసక్తి కలిగిన విద్యార్థి. విద్యార్థులతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. మెప్మా పీడీ భాస్కర్ రెడ్డి.వార్డు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వరరెడ్డి...



విభారె న్యూస్ నవంబర్ 29 నందవరం...ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి నందవరం మండలంలోని మండల హెడ్ క్వాటర్ యందు నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి గుడి, అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండే విధంగా చల్లగా దీవించాలని అయ్యప్ప స్వామిని కోరారు

## శ్రీహరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 16 వ రోజు అన్నప్రసాద వితరణ దాతలు..



విభారె న్యూస్ నవంబర్ 29 ఎమ్మిగనూరు..ఎమ్మిగనూరు శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో స్వాములకు (అన్నప్రసాద వితరణ)కార్యక్రమంలో భాగంగా 16వరోజు29- 11- 2023 బుధవారం దాతలు ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు.వారిని వారి కుటుంబాలకు శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి కృపా కటాక్షములు ఉండాలని ,ఎల్లవేళలా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలనిస్వామి వారిని ప్రార్థిస్తూఆలయంలో అన్నదానం పెట్టదలచుకున్న దాతలు కమిటీ వారిని సంప్రదించి తగు తేదీలను నమోదు చేయించుకోగలరు..అదేవిధంగా అన్నదాన కార్యక్రమం విజయవంతం చేయాలని,స్వామివారి కృపా కటాక్షములు పొందగలరని కోరారు..సంప్రదించవలసిన ఆలయకమిటీ ఫోన్ నంబర్.. సెల్:9951801818..

## రబీకి ఆరుతడి పంటలు సాగు చేయండి మండల వ్యవసాయ అధికారి ఇ. ప్రసాద రావు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 29- నంద్యాల మండలం బిల్లలాపురం గ్రామములో రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం అగ్రికల్చర్ ఏఓ సందర్శించారు. ఆయన రైతులతో మాట్లాడుతూ వర్షాభావ వాతావరణ పరిస్థితులు మరియు రిజర్వాయర్లు మరియు కాలువలకు రబీ సీజన్లో వరి పంటకు నీరు ఇవ్వడం కుదరదని కాబట్టి రైతులు నార్లు పోయవద్దని తెలియజేశారు. ప్రస్తుతము కేసీ కెనాల్ లో నీరు ఉన్నాయని రైతులు వరి నార్లు పోయొద్దని తెలియజేశారు. అలాగే రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా తక్కువ కాలపరిమితి కలిగిన చిరు ధాన్యాలు అయిన కొర్రలు, రాగులు లేదా పప్పు ధాన్యాలు అయిన పెసలు, అలసందలు లేదా ఉలువలు వేసుకోవాలని తెలియజేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190